

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 7 పేజీలు




## పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ

### - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్. ఐ.ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధం అయి ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్ట ర్లు, ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం జరిపారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) నుండి ఆదే శాల అందిన వెంటనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. బిహార్ రాష్ట్ర సాధా రణ ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పూర్త య్యిందని గుర్తు చేశారు. తెలంగాణాలో సైతం ఎలాంటి పొరపాట్లు, తప్పిదా లకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసేలా సన్నద్ధం కావాలన్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను సరిపోల్చుకోవాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు, బీ.ఎల్. ఓలకు శిక్షణలు అందించాలని అన్నరు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అబిగ్యాన్ మాల్వియా, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.






### అంగన్వాడి భవన నిర్మాణాలను

## వెంటనే ప్రారంభించాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతు న్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడు తున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీ రింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో (మిగతా 2లో)

## బాగు చేయించండి సారు...

### - గతంలో ముగ్గురు ప్రాణాలు తీసిన గుంతలు

**సూర్య బోధన్ రూరల్**

2లో





ఫైల్ ఫోటో

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)

### భక్తి శ్రద్ధలతో ఘనంగా

## దర్గా ఉత్సవాలు

### - ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మత గురువులు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామంలో పీరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో, కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఖాన్ ఖాయే ఆబిదుల్ హాష్మీ పీఠాధిపతి హజ్రత్ ముహమ్మద్ షరీఫొద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ దర్గా ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ ఖాన్ ఖాయే హాష్మీ దర్గా జనషిన్ హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ హుస్సేన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఖురాన్ పఠణంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభించారు.అనంతరం దర్గా వద్ద గంధం, చాదర్ లను దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహిం చారు. కుల, మతాలకు అతీతంగా (మిగతా 2లో)



# బాగు చేయించండి సారు....

**సూర్య బోధన్ రూరల్**



సాలురా మండలం లోని ఖాజాపూర్ – సాలూర రహదారిపై సీమ దేవుడి సమీపంలో గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల వద్ద గతంలో ఈ గుంతలను తప్పించబోయి పోతంగల్ మండలం సుంకిని గ్రామానికి హనుమంతు మరియు అతని తండ్రి ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామానికి వెళుతుండగా ఆ గుంతను తప్పించబోయి మరో వాహనం ఢీకొని హనుమంతు అక్కడికక్కడే మృతి చెందగా, అతని తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ప్రమాదంలో ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు కి తీవ్ర గాయాలు కాగా మహారాష్ట్రకు చెందిన మరో వ్యక్తి మరణించాడు. ఆ ప్రమాదం జరిగినప్పుడు స్థానిక గ్రామపంచాయతీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురవడంతో ఆ గుంతలు మళ్లీ ఏర్పడి వాహన దారులు తీవ్ర ఇబ్బ ందులకు గురవుతున్నారు. హుంన్సా – ఖాజాపూర్ మరియు మందర్న గ్రామాల మధ్యలో కూడా పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. ఆ గుంతలను తప్పించబోయి పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరో ప్రాణం బలి కాకముందే శాశ్వత మరమ్మత్తులను చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## హామీ అమలు కాలేదని వికలాంగుల ఆవేదన

**సూర్య రాజంపేట**

అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచినా వికలాంగుల కు ఇస్తామన్న 6 వేలు, వృద్దులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల కు ఇస్తామన్న 4 వేల పెన్షన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దివ్యాంగులు హెచ్చరించారు రాజంపేటలో సోమ వారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ గా అధికారం లోకి వచ్చిన మొదటి నెల నుంచే పెంచిన పెన్షన్ లను అమలు చేస్తామని చెప్పి పదవి లోకి వచ్చిన తర్వాత వికలాంగులను, వృద్దులు వితంతువుల ను గీత, నేత బీడీ కార్మికులను దారుణంగా మోసం చేస్తున్నాడని, భూస్వాములకు రైతు బంధు, రైతు రుణమాఫీ చేస్తూ ఏ ఆధారం లేక పెన్షన్ల మీద బ్రతుకుతున్న వికలాంగుల, మరియు చేయూత పెన్షన్ దారుల పొట్టలు కొడుతున్నాడని గుర్తు చేశారు.

## యూరియా కొరత కాంగ్రెస్ తప్పిదమే

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలోని యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ తప్పిదమే నని వేల్పూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బేల్దారి నవీన్ అన్నారు. వేల్పూర్ మండలంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల సమన్వయ లోపంతోనే యూరియా కొరత ఏర్పడిందని తమ తప్పును తామే తెలుసుకున్నారు అన్న విషయం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గమనించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కావాలని బిజెపి పార్టీని బదనాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో ఓటమిపాలవుతామన్న భయం కాంగ్రెస్ కు చుట్టుకుంది అన్నారు. హిందుత్వంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని వారు దేశానికి ఎప్పుడు వ్యతిరేకంగానే ప్రవర్తిస్తారు అనేది ప్రజలు గమనిస్తున్నారు అనే విషయం వారు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం తన జీవితాన్నే ధారపోసిన మోడీ ని కించపరచడం అనేది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుల లో ప్రధానమైందని అన్నారు. హిందువులపై దాడి జరిగితే ఏ ఒక్క నాయకుడు కూడా ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ముందుకు రాలేదని ధర్మపురి అరవింద్ స్వయంగా పర్యటనలు చేసి హిందూ కార్యకర్తలపై దాడులు జరిగితే సహించబోమని కరాకండిగా చెప్పాడని అన్నారు. యూరియా కొరత అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న పెద్ద నాటకమని రైతులకు కావాల్సినంత యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని కావాలనే దీన్ని రాద్ధాంతం చేస్తూ రైతులకు అందకుండా కాంగ్రెస్ పార్టీ దొంగనాటకాలు ఆడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మలకన్నగారి మోహన్, మండల ఉపాధ్యక్షు జేల్లా ప్రవీణ్, బద్దం రాజారెడ్డి, యాళ్ల రమేష్ , కృష్ణారెడ్డి , సంగేపు రమేష్ జంగన్న, అన్వేష్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## పెన్షన్ పెంచాలని తాహాసిల్దార్ కు వినతి

**సూర్య- నవీపేట్**



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తాహాసిల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే పెన్షన్ లను పెంచుతామని హామీ ఇచ్చి మేని ఫెస్టోలో చేర్చడం జరిగింది. ముఖ్యమ ంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి 22 నెలలు గడుస్తున్నప్పటికీ పెన్షన్ పెంచలేదని. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ లు వికలాంగులు, వృద్ధులు, వితంతులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏమాత్రం సరిపోవడం లేదని దీనివల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఎన్నో రకాల అవమానాలను ఎదుర్కొంటున్న పెన్షన్ దారుల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే పెన్షన్లను పెంచ ాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భయ్యా సతీష్ కుమార్, గంగాధర్ పంతులు, షేక్ యూసుఫ్, గొల్ల నరేష్, గోవింద్, పోశెట్టి, లక్ష్మణ్, చింతల సాయన్న, గంగామణి, బట్టు లక్ష్మి, బైరా నర్సింలు, సంతోష్, వీరప్ప, అబ్బన్న, వెంకట్, పోతరాజు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్

**సూర్య బాన్సువాడ రూరల్**



దివ్యాంగుల పింఛన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతా మని ఎన్నికల సమయంలో కాంగ్రె స్ ప్రభుత్వం ఇచ్చినహామీని వెంట నే అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల సమితి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాల యంలో సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రాన్ని అందజేశారు. దివ్యాంగుల జీవన విధానాన్ని గౌరవప్రదంగా నిలబెట్టేలా వాగ్దానం చేసిన విధంగా పింఛన్ పెంపు తక్షణమే చేపట్టాలని వారు కోరారు. అలాగే సంక్షేమ పథకాల అమల్లో ఎలాంటి ఆలస్యం జరగ కూడదని ప్రభుత్వం దృష్టి సారించాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## పిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం చేసిన డిసిసి అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి టౌన్**

హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గౌ పీసీసీ అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ గారు పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి సంవత్సరము అయ్యిన సందర్భంగా సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్తా అజ్మతుల్లా హుస్సేన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సహకార సంఘాల చైర్మెన్ మనాల మోహన్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు గారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

(మొదటి పేజి తరువాయి)

పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యుఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా దర్గా ఉత్సవాలు.

(మొదటి పేజి తరువాయి)

ఈ ఉర్సు ఉత్సవాలు జరిగాయి. నాగిరెడ్డి పేట మండలంతో పాటు ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, మెదక్, తదితర మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ రహీం షత్తారీ ఉల్ ఖాద్రీ, హజ్రత్ సూఫీ షా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ, రాస్పల్లి దర్గా పీఠాధిపతి,హజ్రత్ సూఫీ షా ఆబిద్ అలీ షత్తారీ ఉల్ ఖాద్రీ, మహమ్మద్ అబ్దుల్ కరీం షత్తారీ ఉల్ ఖాద్రీ, షాదుల్లా చిస్తీ ,షా మునీర్ బాబా,ఖాజా, షా ఇబ్రహీం, ఫరీద్, గౌస్, మస్యుద్దిన్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చే సిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య ఇందూర్**



నిజాంబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామనికి చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి నరసయ్య బర్దిపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే పైడిపల్లి నరసయ్యను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు పైడి నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై బిజెపి టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కలిసి చెప్పాలని సూచించారు. తరుణ్ కుమార్, యశ్వంత్,, సంజీవ్ గౌడ్, అనంత్, సాయికుమార్, అభిలాష్, మహమ్మద్ అయాన్, మహమ్మద్ అఫ్రీన్ లు కాంగ్రెస్ పార్టీ చేరినారు. కార్యక్రమంలో డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు సతీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, మాజీ సర్పంచ్ ఈగ నారాయణ రెడ్డి,మాజీ ఎం పి టి సీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఎంపీడీవోగా డి.లలిత కుమారి

**సూర్య,నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ ఎంపీడీవోగా డి.లలి త కుమారి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నాగిరె డ్డిపేట్ ఇన్చార్జి ఎంపీడీవోగా గత కొన్ని రోజులుగా ఎంపీవో ప్రభాకర్ చారి బాధ్యతలు కొనసాగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీడీ వోగా బాధ్యతలు నిర్వహించిన డి.లలిత కుమారి సోమవారం నాగిరెడ్డిపేట మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ ప్రభాకర్ చారి,సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, తదితరులున్నారు.

# తెలంగాణ విమోచన దినోత్స వాన్ని అధికారికంగా నిర్వహించాలి

**- బిజెపి డిమాండ్...**

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ విమోచన దినోత్స వాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుద ల చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చిన ప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి మాత్రం1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృ త్వంలో భారతదేశంలో విలీనం కావడం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణకు స్వాతంత్ర్యం ఎంతో మందిత్యాగాలు,పోరాటాల ఫలితంగా లభించిందని ఆయన తెలిపారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు తెలంగాణ విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి,తర్వాత ప్రజలను మోసం చేసిందని విమర్శిం చారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధి కారికంగా జరపకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారకంగా నిర్వహిం చాలనీ డిమాండు చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారా యణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్,రూరల్ మండల అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్,గుడుగుట్ల అనిల్ ,నాయకులు పాశం భాస్కర్ రెడ్డి, ఉప్పల అశ్వి న్,నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండల పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 8 మంది ఉపాధ్యాయులను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాలురా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మండల విద్యాశాఖ అధికారిని రాజీవ్ మంజూష పూలమాలలు వేసి ప్రశంస పత్రాలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు ఎనలేని వాని తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. మండల విద్యాధికారిని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, కాబట్టి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయిలు, కృష్ణారెడ్డి, అరుణ్, విటల్ కంబ్లె, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**సూర్య మాక్లూర్**




అన్ని రకాల పింఛన్లు పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చకుండా కాలం వెల్లదిస్తున్నారని ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్,ఎంఎస్పీ నేతలు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సరికేలా పోశెట్టి ఆధ్వర్య తహసీల్దార్ ఆకుల శేఖర్ కు మెమొరాండం సమర్పించారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.రెండు వేల పెన్షన్ 4 వేలు అదేవిధంగా 4 వేల పెన్షన్ 6 వేలకి పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పెంచిన దాఖలాలు లేవన్నారు.పెన్షన్ పెంచుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మధుసూదన్,చిరంజీవి, భాస్కర్,లక్ష్మణ్, రవీందర్,ఒడ్డేన్న,శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

**- టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**




బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాం బాల్య వివాహాలు నిర్వహించమని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి: బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని టీపీసీసీ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సుంకరి గిరిజతో బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా.. 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేపట్టడం హర్షణీయం అన్నారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని, నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,తాజా మాజీ పట్టణ కౌన్సిలర్లు,యూత్ సభ్యులు సంస్థ ప్రతినిధులు జ్యోతి, మమత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా పరిసర ప్రాంతంలో మృతదేహం లభ్యం

**సూర్య,బీర్కూర్**



మండల కేంద్రంలోని దామరంచ మంజీరా పరివాహక ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడి వయసు 35 నుండి 40 సంవత్సరాల మధ్యన ఉంటుందని నలుపు రంగు ప్యాంటు ధరించి ఎడమ చేతిపై లింగమ్మ అని పేరు రాసి ఉందని ఆచూకీ తెలిసినవారు బీర్కూరు పోలీసుల ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఇంటింటికి న్యూట్రిషన్ పై అవగాహన పెంచాలి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సోమవారం రోజున మహిళాభివృది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా మాసం కార్యక్రమాన్ని కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొనడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ న్యూట్రీషన్ పైన అవగాహన పెంచాలని చెప్పారు , గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్ లు మరియు ఆశ లు కలిసి పని చేయాలని చెప్పారు. గ్రామ సభ లో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని సంబందిత అధికారులకు తెలియచేసారు . లోప పోషణ గల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు, ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని సంబందిత అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా వైద్య శాఖ అధికారి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి , పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ గోడప్రతులు,కరపత్రాల ఆవిష్కరించిన

**- బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల, పట్టణ, అధ్యక్షులు నర్సింలు, ఆగల్ దివిటీ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి గోడ ప్రతులను, కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం పార్టీ కార్యక్రమాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు ,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ , కిసాన్ మోర్చ నాయకులు గంగారెడ్డి , జిల్లా నాయకులు మహారాజుల మురళి , మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ప్రధాన కార్యదర్శిలు కుచులకంటి శంకర్,శ్రీను ,అశోక్ ,మహేందర్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ కోశాధికారి గజానంద్ సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి , సతీష్ , పేలాల రాములు యువ నాయకులు శివ ,సాయిలు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ 4 గేట్ల ద్వారా నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు నాలుగు వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు ఎగువ పరివాహక ప్రాంతంలో నుండి ప్రాజెక్టు లోకి 28వేల 128 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లోగా వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ అక్షయ్ తెలిపారు.4 గేట్ల ద్వారా 27,128 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు నిజాం సాగర్ ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదల కొనసా గుతుంది అన్నారు. ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.64 అడుగుల నీరు నిలు వ ఉందని, టీఎంసీలలో 17.80 గాను 17. 28 టీఎంసీల నీరు ప్రాజెక్టు లో నిల్వ ఉందన్నారు. ప్రాజెక్టు లోకి ఎగువ ప్రాంతంలో నుండి వరద నీరు వచ్చి చేరుతూ ఉండడంతో నీటి విడుదల కొనసాగుతుం దన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు, పశువులు, మేకలు, గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలని మంజీరా లోకి వెళ్ళవద్దని ఆయన సూచించారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

**- సిఐటియు..**

**సూర్య- నవీపేట్**



ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడ్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా స్థాయి నుండి ఎలాంటి పిలుపు లేకపోయినా సిఐటియు నాయకులను, ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడాన్ని సోమవారం ఆయన తీవ్రంగా ఖండించారు. స్థానిక పోలీసులు సిఐటియు నాయకులతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు ఆశా వర్కర్లను లాకప్ లో వేస్తామని మహిళ పోలీసులు భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన పోలీసులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై తిరుపతి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పోలీసుల తీరుకు నిరసనగా ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన వారిలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దేవేందర్ సింగ్, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాల్లు సవిత, ఇంద్రలతో పాటు వివిధ గ్రామాల ఆశ వర్కర్లు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన లింగం అనే వ్యక్తికి సోమవాం కాంగ్రెస్ నాయకులు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,హబీబ్,రమేష్,సిరికొండ మహేష్, కృష్ణ,రవి,గంగారాం,బాలరాజు,యువన్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరత నిజం కాదా

## -కండ్లు మూసుకొని కాంగ్రెస్ పాలన చేస్తుందా

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలో ముఖ్యంగా బాల్కొండ నియోజక వర్గంలో ఉన్నటువంటి యూరియా కొరతపై మొన్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారు అని వేల్పూర్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు మానల మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి లు నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు నిజంగా యూరియా కొరత లేకుంటే రైతులందరూ ఒక్క సంచి యూరియా కోసం రోడ్లమీద ఎందుకు నిలబడుతున్నారు సమాధానం చెప్పాలని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువగానే మా కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సప్లై చేసిందని సునీల్ రెడ్డి అంటున్నారు. సునీల్ రెడ్డి మీరు గత ప్రభుత్వం కంటే యూరియా ఎక్కువ సప్లై చేసినట్లయితే రైతులందరూ ఇంత అవస్థలు ఎందుకు పడుతున్నారు నిద్రాహారాలు మాని అర్ధరాత్రి రాత్రింబవళ్ళు ఒక్క బస్తా యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టి పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి నిలబడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. దీనికి సమాధానం చెప్పాలని అన్నారు

మా కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇంటి దగ్గర నుంచి పోస్ట్ చేసి చెప్తే ఆటో లో వచ్చి యూరియా సంచులు ఎన్ని కావాలంటే అన్ని వేసి వెళ్ళేవారు ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉందా మీకు పరిపాలన చేతకాక ముందస్తు ప్రణాళిక



లేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఇలాగే ఇంకో వారం రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే పంట మొత్తం నష్టపోయి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై సమాధానం చెప్పుకోలేక కేంద్ర ప్రభుత్వం మీద నెపం నెట్టుతున్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లోనే మా బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన కేటీఆర్ గారు మనమందరం వెళ్లి యూరియా కోసం ఢిల్లీలో ధర్నా చేద్దామని చెప్పే అడిగారు కానీ మీ కాంగ్రెస్ నాయకులు ఒక్కరూ దానిమీద మాట్లాడలేదు.మోడీ ముందట ధర్నా చేయడానికి భయపడుతున్నారాఅసలు ఒక్కొక్క సొసైటీ కి ఎంత యూరియా అవసరం ఉంది ఎంత సరఫరా చేసారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఏంటో అధికారులను అడిగి తెలుసుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయటం లేదు దేశానికి రైతే వెన్నెముక అలాంటి రైతు ఒక్క యూరియా బస్తా కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు చెర్ల నీళ్లు త్రాగే పరిస్థితి తెచ్చారు....ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ప్రజల పక్షాన రైతుల విజ్ఞాన మహిళల పక్షాన వారి యొక్క సమస్యలను ప్రభుత్వం కు తెలియజేయ దానికి ప్రశ్నిస్తూనే ఉంటాముఈ విధంగా ప్రశ్నిస్తూ ఉంటే మేము మీ మీద ఇంకా స్పీడ్ గా ముందుకి వెళ్లాల్సి వస్తుందని మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు.మా మీద అక్రమ కేసులు పెట్టడానికి మా ఇంటి మీద దాడి చేయడానికి స్పీడ్ గా ముందుకు వెళ్ళడం కాదు. రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేయడానికి స్పీడ్ గా ముందుకు వెళ్ళండి దాంట్లో మీ పనితనం నిరూపించుకోండి కానీ ప్రశ్నించిన వారిని బెదిరిస్తామంటే ఇక్కడ బయపడే వాళ్ళు ఎవరూ లేరు.మీ ప్రభుత్వం రైతులకు మహిళలకు ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క ఆమె సక్రంగా అమలు చేయక పూర్తిగా విఫలమైంది ప్రజలందరు అన్ని గమనిస్తున్నారు గత పరిపాలన ఎలా ఉండే ప్రస్తుతం మీ పరిపాలన ఎలా ఉంది స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని బండకేసుకొనడానికి ప్రజలందరూ మూకుమ్మడిగా సిద్ధంగా ఉన్నారు... ఒక్కో సొసైటీకి 400 యూరియా బస్తులు అవసరం ఉంటే 100 బ్యాగులు ఇచ్చి రైతు నుండి లైనులో నిలబెట్టిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు.ఎద్దు ఏడ్చినా ఎవసం రైతు ఏడ్చినా రాజ్యం ఎప్పుడు బాగుపడదుఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే యూరియా బుక్కిచ్చే రోజు దగ్గర్లోనే ఉంది అని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం రోజున, అంతర్జాతీయ ప్రజా స్వామ్య దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజలదే నిజమైన అధికారమని, ప్రజలు ఓటు ద్వారా రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని, నియంతృత్వ ప్రభుత్వాలు చరిత్రలో పతనమయ్యాయని ప్రజాస్వామ్య ప్రాముఖ్యాన్ని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ లెఫ్ట్ నెంట్ డాక్టర్ ఏ సుధాకర్, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్ , ప్రభుత్వ పాలన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ రాములు ,హిందీ అసిస్టెం ట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు, అర్థ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి రాజగంభీర్ రావు, రాజనీతి శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, రాథోడ్ శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి కాలనిప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు మైక్ సెట్ వితరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో బిసి కాలని లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం బాక్స్ మైక్ సెట్ ను ఫ్రెండ్స్ యూత్ వితరణ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వరలక్ష్మి యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థుల సౌకర్యార్థం పంపిణీ చేసిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మును ముందు ఎంతగానో చేయాలని అభినం దించారు. పిల్లలు నాట్యం చేయడానికి మరియు జనగణమన పాడడానికి సౌండ్ సిస్టం లేనందున పిల్లల కోరిక మేరకు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్కూలు కు అందించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ఉపాధ్యాయులు చంద్రకాంత్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మొండి అశోక్ జుంబ రాతి నవీన్ నవీన్ మగ్గిడి అశోక్ ,శేఖర్ గౌడ్ ,దినేష్, హరీష్, సతీష్, తేజ ,సుశాంత్, చందు, ప్రణయ్, వికాస్, పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, స్కూల్ రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

**సూర్య మోపాల్**

రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న స్కూల్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఏఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సోమవారం ఏఐఎస్ఏఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పేద విద్యార్థులకు అందాల్సిన స్కాలషిప్లు, స్కూల్ మెంబర్స్ నిధులు విడుదల చేయక పోవడం వల్ల పేద విద్యార్థులు మధ్యలోనే వారి చదువును ఆపాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇండ్ల ముట్టడిని చేపట్టానున్నారని పిలుపు మేరకు పోలీసులు నిజామాబాద్ నగరంలోని బోధన్ ఎమ్మెల్యే నివాసం వద్ద, కాంటేశ్వర్ బై పాస్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ అఫీస్ ఇంటి వద్ద, ఆదే విదంగా టీపీసిసి చీఫ్ మహేష్ కుమార్ ఇంటి వద్ద,పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



గీత కార్మికుల సమస్యల పరిష్కారా నికి తన వంతుగా కృషి చేస్తానని, మండలంలోని జంగంపల్లి గ్రామ గౌడ సంఘ నూతన అధ్యక్షుడు సూర్య ప్రకాష్ గౌడ్ చెప్పారు. సోమవారం గౌడ సంఘ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సూర్య ప్రకాష్ గౌడ్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, సత్యం, గాడి రవీందర్ పార్టీ నాయకులు ఉన్నారు

## పెంచిన పెన్షన్ లు ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకుంటాం

**రాజంపేట సూర్య**



అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచినా వికలాంగుల కు ఇస్తా మన్న 6 వేలు, వృద్దులు వితం తువులు చేయూత పెన్షన్ దారుల కు ఇస్తామన్న 4 వేల పెన్షన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దివ్యాంగులు హెచ్చరించారు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ గా అధికారం లోకి వచ్చిన మొదటి నెల నుంచే పెంచిన పెన్షన్ లను అమలు చేస్తామని చెప్పి పదవి లోకి వచ్చిన తర్వాత వికలాంగులను, వృద్దులు వితంతువుల ను గీత, నేత బీడీ కార్మికులను దారుణంగా మోసం చేస్తున్నాడని, భూస్వాముల కు రైతు బంధు, రైతు రుణమాఫీ చేస్తూ ఏ ఆధారం లేక పెన్షన్ల మీద బ్రతుకుతున్న వికలాంగుల, మరియు చేయూత పెన్షన్ దారుల పొట్టలు కొడుతున్నాడని గుర్తు చేశారుకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సట్టి గారి లక్ష్మి, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు గజ్జల రాజు, పందుల భాస్కర్ నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ప్రవేట్ రంగాలలో ఉద్యోగములు కల్పించేందుకు ఈనెల 17న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని మొదటి అంతస్తోగల రూమ్ నెంబర్ వన్ టూ వన్ లో జిల్లా ఉపాధి కల్పనాధి కారి కార్యాల యం నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి మాట్లాడుతూ కంపెనీ 40 జూనియర్ ఆఫీసర్లు, అంతేకాకుండా వివిధ విభాగాలలో ఉద్యోగాలు కలవని అవసరమైన విద్యార్థిని విద్యార్థులు దీని కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.దీనికి విద్యార్హతలు సంబంధిత క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్ తో పాటు వయసు 18 నుండి 25 సంవత్సరాల లోపు అభ్యర్థులు యువతీ యువకులు అర్హులని పూర్తి బయోడేటా తోని ఈనెల 17న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి రావలసిందిగా ఆయన కోరారు. మరింత సమాచారం కొరకు 7671 974009, 9059 88 8389 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## పాఠశాలలో హిందీ దినోత్సవం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో ఆర్ మల్లీశ్వరి అధ్యక్షతన హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ హిందీ అనేది దేవనాగరి భాష అని ప్రతి ఒక్కరు ప్రతి హిందీ నేర్చుకున్నప్పుడే ఇతర రాష్ట్రాలకు వెళ్లవచ్చునని భారత దేశంలో వివిధ రాష్ట్రాలను సందర్శించినప్పుడు హిందీ భాష చాలా ప్రాముఖ్యత వహిస్తుందని తెలపడం జరిగింది. పాఠశాల జిహెచ్ఎం మల్లీశ్వరి హిందీ దివస్ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలిని శ్రీదేవి నీ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హిందీలో వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.డాన్స్, స్పీచ్,కవితలు చెప్పడం వాటిలో గెలుపొందిన వర్షిని అండ్ గ్రూప్ మీనా, రుద్ర,తేజ,రక్షిత్, శృతి, పావని వీరందరూ వివిధ రకాల పోటీలలో పాల్గొని బహుమతులు గెలవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు హిందీపై ఉపన్యాసాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రవిచందర్,రఘునాథ్,సుని త,శ్రీదేవి, శ్రీలక్ష్మి, దేవ సుకన్య, యమున, కాంతయ్య, రాజేంద్ర,దేవరాజ్, సదాశివ్, వినోద్, జాన్సన్, వేణుగోపాల్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ ఆంజనే యులు తెలిపారు. మెదక్ జిల్లా రామయంపేట పట్టణానికి చెందిన పోచమ్మల స్వామి సోమవారం మద్యం సేవించి వాహన ం నడుపుతూ పోలీసుల తనిఖీలు పట్టు పడగా అతనిని జిల్లా కేంద్రంలోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా జడ్జి చంద్రశేఖర్ రెండు రోజుల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## - సిఐటియు చంద్రశేఖర్ డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మినిస్టర్ ల ఇళ్ల ముందు ధర్నా చేయాలని పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో లో అంగన్వాడీ మినీ అంగన్వాడి లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామనిpf.esi సౌకర్యం కల్పిస్తామని రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ కాళీ పోస్టుల భర్తీ 24 రోజుల సమ్మె వేతనం తదితర సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ ఆయన నివాసం వద్ద కామారెడ్డి లో అంగన్వాడి టీచర్ ఆయాలు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి కే చంద్రశేఖర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసి డిఎస్ తో పాటు విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని తెచ్చింది. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను మొత్తం నిర్వహించేస్తున్నది. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్య పేరుతో ఐదు సంవత్సరాలలో పిల్లలను విద్యాశాఖను అప్పగిస్తూ



నిర్ణయం చేసింది ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి అంగన్వాడి కేంద్రాలనే నిర్వహించాలి విద్యా బోధన బాధ్యతలను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలి అదనపు వేదం చెల్లించాలి దీంతో పాటు అంగనవాడి సేవలను తప్పనిసరి చేసినప్పి క్యాప్చర్ ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి ఈ విధానం వల్ల అంగన్వాడి టీచర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయడం లేదు అనేక ఆకాంక్షాల వల్ల పేస్ క్యాప్చర్ కావట్లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మిన పోస్టులు పెట్టిన విధంగా కనీస వేతన 18000 రూపాయలు ఇవ్వాలి పిఏపీఎస్సీ సౌకర్యం కల్పించాలి హామీ ప్రకారం వెంటనే జీవో నెంబర్ ఇన్ సవరించాలి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2024 జూలై 1 నుంచి చెల్లించాలి మూడు నెలల పిఆర్సి మినీ టీచర్కు 11 నెలల ఏరియాస్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు 10 నెలల %ఎఎ% యి బకాయిలు వెంటనే చెల్లించాలి వెంటనే భర్తీ చేయాలి సీనియారిటీని బట్టి ఇంక్రిమెంట్ నిర్ణయించాలి ఐసిడిఎస్ మంత్రి గారి హామీ ప్రకారం కార్యన్నలు కారణ్య నియమకాలు త్వరగా నిర్ణయించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు ఎలాంటి శక్తులు లేకుండా ఆసరా పెన్షన్ ఇవ్వాలి మట్టికల్స్ జీవో నెంబర్ 11 సవరించాలి టీచర్లతో సమానంగా హెల్పర్లకు 20,000 చెల్లించాలి 2017 నుండి టీఏ డీఏ ఇంక్రిమెంట్ ఇంచార్జ్ అలవెన్స్ బకాయి చెల్లించాలి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలి అదన పనులు చేయించకూడదు తదితర న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి పిఏ గారికి మరియు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదామ అరుణ్ కుమార్ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి బాబాయి లక్ష్మి యాదమ్మ సురేఖ విజయ సరిత సుజాత సునంద సిద్దమ్మ లలిత సురేఖ రాణి కవిత అలివేలు స్రవంతి సరస్వతి ఇందిరా రాజేశ్వరి రాణి అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి రాకుండా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో వర్షం కురుస్తున్నందున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి, నీరు నిలవ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపింపచేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్వాందిగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో గల అన్ని మున్సిపాలి టీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహిఒచాలని సూచించారు. రానున్న రెండు మూడు రోజులు జిల్లాలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ ప్రగతిలో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనిర్స్ డే

**సూర్య ఇందూర్**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం నిజామాబాదు నగరంలోని లయన్స్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్కిటెక్ట్ వెంకటేష్,బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ లెక్చరర్ గా పనిచేస్తున్న ఇంజనీర్ కొండ ప్రకాష్ లను సన్మానించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి,పి.రాఘవేందర్,ప్రోగ్రామ్ చైర్మెన్ చెన్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్ చెప్పారు. మండలంలోని జంగంపల్లి గ్రామ పాలనాధికారులుగా నియమితులైన నిరిడిదత్తు,జ్యోతి అలాగే గ్రామ ఐకెపి సెంటర్ అధికారిగా నియమితులైన స్వాతిని సోమవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమత సత్యం,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రకాష్, సీనియర్ నాయకులు రామస్వామి,గాడి రవీందర్, ప్రవీణ్ గౌడ్, కార్తీక్,రవి,కొమ్ము రమేష్, సందీప్,మహేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బాబు ఉన్నారు.

## వరద ముంపు గ్రామాల బాధితులను ఆదుకోవాలి

**సూర్య బోధన్**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో బోధన్ నియోజకవర్గ వరద ముంపు గ్రామాలు హంగర్ గా, కోపర్గా, మందర్న, హున్సా, ఖాజాపూర్ రైతులకి పంట నష్టం ఎకరానికి 30 వేలు చెల్లించాలని, వారి ఇండ్లకి మరమ్మత్తులకి ప్రభుత్వము ఆదుకోవాలని కలెక్టర్‌కు మెమోరండం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూరెళ్ళ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపీ కిషన్, రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, సాలూరు మండల అధ్యక్షులు రావుబాగంగాధర్, రెంజల్ మండల అధ్యక్షులు యోగేష్, మనోహర్, ప్రవీణ్, రాజేందర్ గౌడ్, ఎనుగంటి గౌతం, బిల్లా విజయ్, కస్ప లింగం, సాగర్ గౌడ్, శివ ముప్పు గ్రామాల రైతులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు ని కుటుంబాన్ని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భక్తవత్సలం నాయుడు సోదరుడు తెలంగాణ ఉద్యమకారులు గడ్డం లీలా వినోద్ కొన్ని రోజుల క్రిందట అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. సోమవారం రోజు నిజామాబాద్ రూరల్ భూపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భక్తవత్సలం, లీలా వినోద్ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.గడ్డం లీలా వినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి దశ, మల్లి దశలలో గడ్డం లీలా వినోద్ చురుగ్గా పాల్గొన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు నాతో పాటు పని చేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గు భోజన, బాగా రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారుని కలిసిన నాయకులు

**సూర్య బీబీపేట్**



మండలం ని నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బీబీపేట మండలానికి యూరియాను కావలసినంత తెప్పించవలసిందిగా ఆయనకు విన్నవించారు. స్పందించిన షబ్బీర్ అలీ బీబీపేట విండో పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాలలో గల గోదాముల వద్దకు యూరియా వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. యూరియా కోసం రైతులు ఎలాంటి రంది పెట్టుకోవద్దని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలా శ్రీనివాస్, బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి ఉన్నారు.

## వైయస్సార్ కాలనీలో పేరుకుపోయిన ముళ్ళపోదలు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో పారిశుద్ధ్యం లోపించిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు, రోడ్లు లేకపోవడంతో చిన్న వర్షానికి మురుగునీరు ఇంట్లోకి ప్రవహిస్తుందని, గతంలో అధికారులకు సమస్యను ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, ముళ్ళ పొదలతో తీవ్ర అవస్థలు పడుతున్నామని, కాలనీలో మురుగునీరు పారడంతో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం బారిన పడుతున్నామని దయచేసి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నామని కాలనీవాసులు తెలిపారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ కరపత్రం విడుదల

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ విమోచన దినోత్సవం పై బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ విమోచన దినోత్సవం కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఆగస్ట్ 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైంది... భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యింది... భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం నిషేధమైంది.. తెలుగు భాష పరాయిదిగా మారింది... పచ్చి మతోన్మాది ఖాసీం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల మూక అకృత్యాలు అన్నీ ఇన్నీ కాదు... మనుషులను వరసలో నిలబెట్టి తుపాకీతో కాల్చి చంపడాలు... చెట్టుకు కట్టి సామూహికంగా ఉరితీయడాలు... మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడాలు... హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు, దోపిడీలు, దొమ్మీలు... చెప్పుకుంటూ పోతే నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారని అన్నారు. నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజల



వీరత్వానికి, 'ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందనీ అన్నారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం, నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాల న్నా.. వారిని సముచితంగా స్మరించుకోవాలన్నా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలనీ అన్నారు. 2014లో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనదినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవ చ్చని ప్రజలు అనుకున్నారు. కానీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద్వ వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాసలే అయ్యాయి. ఉద్యమ కాలంలో 17 సెప్టెంబర్ అధికారికంగా ఎందుకు నిర్వహించరు అని నిలదీసిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ఓవైసీలకు తలొగ్గి స్వరం మార్చారు. రజాకార్ల వారసులైన ఎంఐఎంకు భయపడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారని అన్నారు. కేంద్రమే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా, ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా వేడుకలను అధికారికంగా నిర్వహించారు. పక్కదారి పట్టించే మారుపేర్లతో కాకుండా సెప్టెంబర్ 17 వేడుకలను తెలంగాణ విమోచన దినోత్సవం'గానే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలు జరపాలని 1998లో మొదలుపెట్టిన బిజెపి పోరాటం మధ్యలో కరోనా కారణంగా రెండేళ్లు మినహాయిస్తే 25 ఏళ్లుగా కొనసాగుతోందనీ, ఈసారి బిజెపి విమోచన ఉద్యమ రజతోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని సురాయి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సురాయిపల్లి స్కూల్ తండాలో సోమవారం లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాయి ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ అధికారి పాశం గోవిందరెడి డ,ఎల్లారెడ్డి డివిజన్ సామజిక ఆరోగ్య అధికారి ఠాగూర్ ల ఆధ్వర్యంలో సోమవారం దోమల లార్వా,దోమల నివా రణ చర్యలు,దోమలు పుట్టకుండా,దోమలు కుట్టకుండా అవగాహనా కలిగిం చడం జరిగిందన్నారు.వర్షాల కారణంగా ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉంచుకోవాల న్నారు.ఇంటి పరిసర ప్రాంతా లలో పాత ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ సామాన్లు, కొబ్బరి చిప్పలు,వాడి పాడేసిన కొబ్బరి బొండాలు,ప్లాస్టిక్ గ్లాసులు,పాత రుబ్బు రోళ్లు, పాత టైర్లు ఇవన్నీ దోమలకు ఉత్పత్తికి ప్రధాన స్థావరాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు వచ్చిన ఎడల వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్త, ఎమ్.ఎల్.హెచ్.పి,లేదా ఆశ కార్యకర్తలను సంప్రదించా లాన్నారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, గంగామణి, రాజమణి,స్వప్న ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**సూర్య మోర్తాడ్**



ప్రసవానికి తీసుకెళ్తున్న గర్భిణీ కి 108 లోనే ఒక్కసారిగా నొప్పులు పెరిగిపోవడంతో సిబ్బందియే వైద్యుల సలహాలు తీసుకుంటూ ప్రసవం చేసారు. వైద్య సిబ్బంది చొరవను గ్రామస్తులు అభినం దించారు. పూర్తి వివరాలు ఇలా వున్నాయి. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మంజులకు ఐదవ కాన్పు. సోమవారం ఉదయం ఒక్కసారిగా ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు సమాచారం ఇచ్చారు. భీంగల్ 108 సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకొని ప్రథమ చికిత్స చేస్తూ, గర్భిణీ ని కమ్మర్పల్లి ఆసుపత్రి కి తరలిం చారు. అయితే మార్గ మద్యలోనే మంజుల కు నొప్పులు పెరిగాయి. ఈ సమాచారాన్ని ఇటు వైద్య బృందానికి అటు ఇ ఆర్ సి పి వైద్యులకు సమా చారం అందించారు. వెంటనే ఇ ఆర్ సి పి వైద్యులు అందిస్తున్న సూచనలు పాటిస్తూ, అంబులెన్సు లోనే 108 సిబ్బంది మంజులకు కాన్పు చేసారు. పండంటి మగ బిడ్డ జన్మించాడు. వెంట వచ్చిన కుటుంబ సభ్యులు 108 సిబ్బంది కి ధన్యవాదములు తెలుపుతూ, ఆనందంతో తబ్బిబ్బయ్యారు. అనంతరం తల్లిని, బిడ్డను, కమ్మర్పల్లి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బంది తల్లి,బిడ్డలకు అవసరమైన వైద్యం నిర్వహిం చారు. అత్యవసర సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బంది కి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా అభినందనలు తెలిపారు.

## నీట మునిగిన పంట పొలాల పరిసర ప్రాంతంలో విద్యుత్ సమస్యల లేకుండా కొత్త లైన్లను బిగించి విద్యుత్ సరఫరా చేస్తున్నాం ...!

**- విద్యుత్ శాఖ ఎస్ సి యన్ శ్రవణ్ కుమార్**

**- ఈ ఈ, విజయ సారథి**

**సూర్య ఎల్లారెడ్డి**



గత పక్షం రోజుల క్రితం కురిసిన భారీ కుంభ వర్షానికి ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పోచారం ప్రాజెక్టు దిగువన ఉన్న మంజీరా నది పరివాహక ప్రాంతంలో ఉన్న పంట పొలాల్లో విద్యుత్ అంతరాయం కలిగి రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతులకు,విద్యుత్ అంతరాయం రాకుండా చూడాలని ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం, విద్యుత్ శాఖ అధికారులు పనులను చకచగా కొనసాగిస్తున్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని వెంకంపల్లి గ్రామంలో మంజీరా నది పరివాహక ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఉండడంతో విద్యుత్ శాఖ అధికారులు 11 కేవీ విద్యుత్ ప్రత్యేకంగా రైతుల పంట పొలాల వద్దకు రహదారి వెంబడి కొత్త లైన్లు వేసి విద్యుత్ అందిస్తున్నారు. ఈ క్రమంలో, విద్యుత్ శాఖ ఎస్ సి , శ్రవణ్ కుమార్, ఎల్లారెడ్డి డి ఈ విజయసారథి పనులను నేరుగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాండూర్ కిచ్చన్నపేట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి, సి డి సి డైరెక్టర్,పీర్ రెడ్డి, ఏ డి ఏ, లైనింగ్ ఇన్స్పెక్టర్ సురేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది అశోక్ రైతులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరుమల్ల పెద్దమ్మ తల్లి గ్రామ కమిటీ ఏకగ్రీవం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవం చేశారు.గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో పెద్దమ్మ తల్లి గ్రామ కమిటీని ముదిరాజ్ పెద్దల సమక్షంలో నిర్వహించారు.అధ్యక్షుడుగా బద్ద పౌరాజ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోడబోయిన రాజు ముదిరాజ్,కుమార్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి పద్మారావు ముదిరాజ్,కోశాధికారి ఈర్ల చిరంజీవి ముదిరాజ్,సలహాదారులుగా దుర్గేష్ ముదిరాజ్, సాయిబాబా ముదిరాజ్, బాలరాజు ముదిరాజ్, సురేష్ ముదిరాజ్,లను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు బద్ద పౌరాజ్ మాట్లాడుతూ పెద్దమ్మ ఆలయ అభివృద్ధి కోసం ముదిరాజుల సంక్షేమం కోసం కృషి చేస్తు ఎప్పుడు అందుబాటులో ఉంటు నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.గ్రామ ముదిరాజ్ పెద్దలు,యువకులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో హిందీ దివస్

**- ప్రిన్సిపాల్ తోట గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్లో సోమవారం హిందీ దివస్ కార్యక్రమాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తోట గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ తోట గాంధీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 14 సెప్టెంబర్ రోజున హిందీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని ప్రిన్సిపల్ తోట గాంధీ అన్నారు హిందీ భాష దేశంలోనే ప్రజలను ఏకమవడానికి ఉపయోగపడుతుందని అన్నారు అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి .కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలవంతరావు, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్ ,రాజశేఖర్ ,శివకుమార్, తదితరులు ఉన్నారు

## త్వరలోనే కామారెడ్డి లో బహిరంగ సభ

**- టీపీసీసీ చీఫ్**

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే జిల్లా కేంద్రంలో బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభను నిర్వహిస్తామని, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సోమవారం టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, టిపిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయనను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి రిమాండ్

**సూర్య- నవీపేట్**




మహారాష్ట్ర జరపట్వాడ్ గ్రామానికి చెందిన వ్యాకంటి పిరాజీ యంచ గ్రామంలో నివాసం ఉంటూ దొంగతనానికి పాల్పడడంతో సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. జాతీయ రహదారి 161 నిర్మాణం పనులలో భాగంగా యంచ శివారులో గల గోదావరి నది పై నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనుల నిమిత్తం అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిలువ ఉంచిన రెండు టన్నుల ఐరన్ స్టీల్ రాడ్ లను తన ట్రాక్టర్ సాయంతో దొంగతనానికి పాల్పడిన పీరాజీ పై ఈ నెల 10న కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విచారణలో భాగంగా దొంగతనానికి పాల్పడింది పీరాజీ అని తేలడంతో అరెస్టు చేసి సుమారు రెండు టన్నుల ఐరన్ రాడ్లను, దొంగతనానికి ఉపయోగించిన ట్రాక్టర్ ను రికవరీ చేసి దొంగతనానికి పాల్పడిన పీరాజీని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఐరన్ రాడ్ల విలువ సుమారు 1లక్ష 70 వేల వరకు ఉంటుందని తెలిపారు.

## రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం...

**సూర్య బోధన్**

విహెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు... ఎంఆర్ఓ కార్యాలయం ముట్టడి చేసి ఎంఆర్ఓకు సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సుజాత సూర్యవంశి విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ.. వికలాంగులకు రూ. 6 వేలు, పెన్షన్, వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులకు రూ. 4 వేలు, పెన్షన్ పెంచాలని, కండరాల క్షీణ తగలవారికి రూ. 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని అలాగే వృద్ధులు, వితంతువులు, ఒంటరిమహిళల కు,బీడీ కార్మికులకు 4000 పింఛను పెంచుతామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన మాట ప్రకారం పింఛను పెంచకుండ మోసం చేస్తున్నారు. చేయూత పింఛను పెంచుతానన్నా రేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకోకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చేయుత పింఛన్లను పెంచకపోయిన, కొత్త పింఛన్లను మంజూరు చేయకపోయినా, రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లసింగారి భూమయ్య మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, విహెచ్‌పిఎస్ మండల నాయకురాలు చందన, హనుమాన్లు, సైదయ్య, ధర్మయ్య, సావిత్రి,మాధవరావు, లక్ష్మి, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పారిశుధ్య లోపం

**సూర్య కమ్మర్ పల్లి**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో పారిశుధ్యం లోపించి ంది.అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొత్తం గడ్డి ఏపుగా పెరిగింది.వర్షం నీళ్లు చేరి అంగన్వాడి కేంద్రానికి వచ్చు పిల్లలకు, బాలింతలకు, పారిశు ద్య లోపం వలన సీజనల్ అంటు వ్యాధులు మలేరియా,డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదం ఎక్కువ ఉంది.స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధుల్లో లేదు.కేంద్రంలో పిల్లలు లేరు.విధుల్లో అంగన్వాడి టీచర్ హాజరు కాలేదని అంగన్వాడి కేంద్రంలోని ఆయాను అడగగా టీచర్ ఇప్పుడే నిజామాబాద్ మీటింగ్ కు వెళ్లారని తెలిపింది..మండల సూపర్వైజర్



వివరణ.అంగన్వాడీ కేంద్రంలో టీచర్ విధుల్లో లేకపోవడంతో కమ్మర్ పల్లి మండలం అంగన్వాడి సూపర్వైజర్ గంగా హంసను చరవాణి ద్వారా వివరణ కోరగా ప్రభుత్వానికి అంగన్వాడీ టీచర్స్ వారి డిమాండ్స్ కొరకు ధర్నాలో పాల్గొనడానికి వెళ్లిందని తెలిపారు.గత నెల రోజుల క్రితం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా కేంద్రానికి సంబంధించిన సెంటర్ రిజిస్ట్రేషన్ బోర్డ్ మరియు పారిశుధ్య లోపం తదితర సంబంధిత సమస్యలను గుర్తించామని వాటి సమస్యల పరిష్కారానికై సిడిపిఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

**సిడిపిఓ స్వర్ణలత వివరణ.**

సిడిపిఓ స్వర్ణలతను చరవాణిలో సంప్రదించగా అంగన్వాడి కేంద్రం టీచర్లకు ధర్నాలో పాల్గొనడానికి పర్మిషన్ గురించి వివరణ అడగగా తాను పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు.అంగన్వాడీ టీచర్ల వారి డిమాండ్స్ నెరవేరడానికి ధర్నాకు వెళ్లినట్లు తెలిపారు.

## పల్వంచ మండలానికి జడ్పిటిసి ఎంపీపీ ఎస్సి రిజర్వేషన్ కు కేటాయించాలని జిల్లా కలెక్టర్, లకు వినతి..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి అసెంబ్లీలో 7 మండలాలు ఉన్నాయి.ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, గాంధారి, లింగం పేట్, రామారెడ్డి, తాడ్వాయి, సదాశివానగర్ అందులో రెండు మండలాలు ZPTC, MPP స్థానాలను SC రిజర్వేషన్ కు కేటాయించడం జరిగింది.తాడ్వాయి, సదశివానగర్ అలాగే కామారెడ్డి అసెంబ్లీలో 7 మండలాలు ఉన్నాయి. కామారెడ్డి, భిక్నూర్, రాజంపేట్,మాచారెడ్డి,దోమకొండ,బీబీపేట్,పల్వం చ ఇందులో పోయిన పీరియడ్ లో నూతనంగా ఏర్పడిన బీబీపేట్ మండలానికి SC రిజర్వేషన్



కేటాయించడం వల్ల ZPTC, MPP SC వాళ్ళు గెలుపొందారు. అలాగే ఈసారి నూతనంగా ఏర్పడిన పల్వంచ మండలానికి కూడా SC రిజర్వేషన్ కేటాయించి SC కులాల వాళ్ళు ZPTC, MPP అయ్యే విధంగా కృషి చేయాలని కోరుతూ సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ , JC లోకల్ బాడీస్ చందర్ కు మెమోరాండం ఏ ఐ ఏ వై.ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిడి స్వామి, MRPS రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము పాల్వంచ మండల ఉపాధ్యక్షులు ఇసాయిపేట్ శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేత బహుమతుల ప్రధానం

**సూర్య ఇందూర్**

యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిజామాబాదు లోని జిల్లా స్థాయి లో గత నెల 25వ తేదీన గిరిరాజ్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన 5K రెడ్ రన్ కళాశాల బాలుర విభాగంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ తరపున సిద్ధార్థ్ మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్), బాలాజీ రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్ లు కైవసం చేసుకున్నారు. అలాగే బాలిక ల విభాగంలో శ్రీవర్ధిని గిరిరాజ్ కాలేజ్ మొదటి స్థానం ఆ(1000 క్యాష్ ప్రైజ్) అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి అఖిల ద్వితీయ స్థానం



(500క్యాష్ ప్రైజ్ )గెలుపొందారు. అలాగే గత నెల 23వ తేదీన బోర్గం( పి )హై స్కూల్ నందు నిర్వహించిన క్విజ్ పోటీల లో ముబారక్ నగర్ కు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు దీక్షిత మరియు గంగోత్రి మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్) అలాగే కుమార్ గల్లికి చెందిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థినిలు మహేక్ ఫిర్దోస్ , మరియు లావణ్య రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్) ను పొందారు. గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ టి. వినయ్ కృష్ణ రెడ్డి గారు మరియు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ,మెడల్స్ మరియు క్యాష్ ప్రైజ్ తో విద్యార్థిని విద్యార్థులను సత్కరిం చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్ రెవిన్యూ ఏ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలినా చొంగుతూ మావి, డిఆర్డిఏ పిడి సాయ గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రాజ శ్రీ , జిల్లా టీబి నియంత్రణ అధికారి. డా. దేవి నాగేశ్వరి , జిల్లా విద్యాధికారి శ్రీ అశోక్ గారు, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు మరియు డిపిఎం సుధాకర్ , టీబిసీవో రవి గౌడ్, నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందించుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు,



బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్న పోషణ మాసంలో భాగంగా రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశ్యమని గుర్తు చేశారు.జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలలో ప్రస్తుతం వారు ఎంత బరువు కలిగి ఉన్నారు, వాస్తవంగా ఉండాల్సిన బరువు ఎంత అనే వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో రక్తహీనత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు గ్రామస్థాయిలో అధికారులందరు సమన్వయంతో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన, పోషకాహార పద్ధతులు, త్రాగునీరు, పరిశుభ్రత , టీకాల గురించి అవగాహన కల్పించాలని, ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తూ చిన్నారులు పోషణ లోపం బారిన పడకుండా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఈఓ అశోక్, ఐ.సి.డీ.ఎస్ సీడీపీఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టు కోండి సారు.!

**-కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలయిన కొత్త పెన్షన్లు లేనే లేవు ..!**

**-అర్హులైన లబ్ధిదారులు అంధకారంలోనే ఉన్నారు**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నేత సామ్యూల్ మాదిగ**

**- తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతి పత్రం అందించిన**

**- వికలాంగుల జిల్లా నాయకులు ఆదిమూలం సతీష్ గుప్తా**

**సూర్య ఎల్లారెడ్డి**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు రెండు సంవత్స రాలు కావస్తున్న కొత్త పెన్షన్లు ఇప్పటికీ ఊసే లేదని, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు ఆదిమూలం సతీష్ గుప్తా అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శామ్యూల్ మాదిగ, పద్మారావు మాదిగ తో కలిసి మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎంతోమంది వితంతువులు వృద్ధులు అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ కొరకు ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్ల ఊసే లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఎన్నికల హామీలు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చాలని తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం 4000 రూపాయల పెన్షన్, అర్హులైన పలు లబ్ధిదారులకు ప్రభుత్వం చెప్పిన విధానంగా టెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పలువురు వికలాంగుల సంఘం సభ్యులు వృద్ధ, వికలాంగులు తో వికలాంగుల నాయకులు ఆదిమూలం సతీష్ గుప్తా తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు..!



## రామన్నపేటలో రాజుకున్న వివాదం

**- గ్రామాభివృద్ధి కమిటీ రద్దు చేస్తున్నట్లుగా న్యాయమూర్తికి లేఖ**

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ఒక వర్గానికి గ్రామ అభివృద్ధి కమిటీకి మధ్య జరిగిన వివాదం సద్దుమణిగిందనుకున్నలోపే మళ్ళీ బగ్గుమంది. అయితే ఒక వర్గం వారు సర్వే నంబర్ 350 లో ఐదు ఎకరాల మూడు గుంటల ప్రభుత్వ భూముల లను కబ్జా చేసి ప్రహరీ నిర్మించి అందులో ఉన్న దేవాలయాలను మాకు సంబంధించినవి అని గ్రామాభివృద్ధి కమిటీకి తెలపడంతో గ్రామ అభివృద్ధి కమిటీ వారు ఇది అందరికీ సంబంధించిన భూమి అని ఇందులో ఉన్న దేవాలయాలు అందరికీ సంబంధించినవి అని తెలిపారు. అయితే ఆ వర్గం వారు ఇందులో ఉన్న దేవాలయాలను ఉన్న విగ్రహాలను మీరు తీసుకెళ్లాలని తెలిపినట్లుగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆరోపించింది. అయితే ఈ విషయంపై గ్రామ అభివృద్ధి కమిటీకి ఒక వర్గానికి జరిగిన సంఘర్షణలు భాగంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆ వర్గాన్ని కుల బహిష్కరణ చేశారని ఆ వర్గం వారు ఆరోపించి వారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు . దీనిపై మండల రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు ఇరు వర్గాల మధ్య సమన్వయాన్ని కుదిరించి వివాదాన్ని శాంత పరిచారు. అప్పుడు మేము కుల బహిష్కరణ చేయలేమని కావాలనే మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు గ్రామంలోని మైకు ద్వారా కుల బహిష్కరణ చేయలేమని చాటింపు వేయించారు. అయితే ఇరు వర్గాలను సముదాయించే క్రమంలో ఒకరంటే ఒకరు వినకపోవడంతో ఇది కాస్త హైకోర్టుకు చేరడంతో హైకోర్టు వారు ఇది కులానికి సంబంధించిన వివాదం కాదు అని భూమికి సంబంధించినది కేసు కొట్టి వేసినట్లుగా సమాచారం. అయితే అయితే మళ్లీ మూడు సంవత్సరాల తర్వాత ఆ వర్గం వారు మళ్లీ కుల బహిష్కరణ చేశారని ఫిర్యాదు చేయడంతో వివాదం జిల్లా కోర్టుకు చేరడంతో న్యాయమూర్తి గ్రామ అభివృద్ధి కమిటీకి పలు సూచనలు చేస్తూ గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలు ఎక్కువవుతున్న దృష్ట్యా గ్రామాభివృద్ధి కమిటీని రద్దు చేయాలని సూచించినట్లుగా గ్రామస్తులు తెలిపారు అయితే 24 సంఘాలపై ఒక వర్గం వారు కావాలనే ఎలాంటి బహిష్కరణ లేకుండానే చేశారని చెప్పడం ఎంతవరకు న్యాయం అనేది ఆలోచించాల్సిందిగా న్యాయమూర్తికి గ్రామస్తులు మొరపెట్టుకున్నారు .తదనంతరం ఈ విషయంపై గ్రామస్తులు జిల్లా న్యాయమూర్తి కలిసి మీరు చెప్పినట్టుగానే గ్రామాభివృద్ధి కమిటీని రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించి రాతపూర్వకంగా రాసిన లేఖను న్యాయమూర్తికి అందించారు. అనంతరం తాసిల్దార్ కు మరియు మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో కూడా గ్రామాభివృద్ధి కమిటీ రద్దు చేస్తున్నట్లుగా ఒక లేఖను పోలీసులకు అందజేశారు